క్లుప్తంగా

పకడ్బందీగా వీధి లైట్ల నిర్వహణ


శిక్షణ ఇస్తున్న మాస్టర్ ట్రైనీ

ఇచ్ఛాపురం రూరల్ : వీధి లైట్ల నిర్వహణపై సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఈఓపీఆర్‌డీ సత్య నారాయణ అన్నారు. గ్రామీణ అభివృద్ధి శిక్షణ సంస్థ ద్వారా పంచాయతీ సర్పంచ్‌లకు, కార్య దర్శులకు మూడు రోజుల పాటు ఇచ్చిన శిక్షణ శనివారంతో ముగిసింది. వీధి దీపాల నిర్వహణ, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ వార్షిక కార్యచరణ ప్రణాళికను మాస్టర్ ట్రైనీ హేమంత్ వివరించారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు


తిప్పనపుట్టుగలో దోమల మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్...

ఇచ్ఛాపురం రూరల్: గ్రామాల్లో పారిశుద్ధ్యం కొరవడటంతో 'రోగాలు పంజా' అనే శీర్షికను శుక్రవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి వైద్య సిబ్బంది స్పం దించారు. శనివారం ఈదుపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిప్పనపుట్టుగలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పది రోజుల్లో రెండు డెంగీ కేసులు నమోదు కావడంతో చెత్తా చెదారాన్ని తొలగించి దోమల నివారణ ద్రావ ణాన్ని పిచికారీ చేశారు. కార్యక్రమంలో పం చాయతీ కార్యదర్శి నీలాపు శ్రీనివాసరావు, హెల్త్ సూపర్‌వైజర్ త్రివిక్రమ్, సీహెచ్‌ఓ దివ్య భారతి, హెచ్‌వి గోవిందమ్మ, ఏఎన్‌ఎం కమల, చైల్డ్‌లైన్ లింక్ వర్కర్ గున్న రవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వరుస విధానంతో అధిక దిగుబడులు


వరినాట్లను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

కంచిలి: ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా వరుస క్రమంలో వరినాట్లు వేయడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని సోంపేట వ్యవసాయ డివిజన్ వ్యవసాయ సహాయ సం చాలకులు పి.జగన్మోహనరావు అన్నారు. మం డలంలోని బూరగాంలో రైతు కప్ప గోపీనా థ్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో లైన్ సోయింగ్ పద్ధతిలో వరినాట్లు వేసే విధానంపై అవగాహన కల్పించారు. దీనివల్ల పైరుకు గాలి, వెలుతురు, నీరు తగినంతగా అందు తుందన్నారు. చీడపీడలు తక్కువగా ఆశిస్తాయ న్నారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పీ సీర కామరా జు, వీఏఏ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత


మొక్కలు నాటుతున్న సభ్యులు

కాశీబుగ్గ: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించాలని బాధ్యత అంద రిపైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో బద్రమ్మ పార్కు ఆవరణలో పలాస లయన్స్ క్లబ్ కాష్యూ ల్యాండ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో శని వారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ గురిటి సూర్యనారా యణ, లయన్స్ క్లబ్ వనిత అధ్యక్షురాలు తర్లానా శ్వేతకుమారి, కార్యదర్శి మలా _ సం తోషి, కోశాధికారి తూముల గాయత్రి, పూర్వ అధ్యక్షురాలు మల్లా జయశ్రీ, గురిటి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు


జాడుపూడి కాలనీ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు

కంచిలి: గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని సోంపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఆర్.జైభీమ్ హెచ్చరించారు. ఈ మేరకు శని వారం సిబ్బందితో కలిసి జాడుపూడి కాలనీ వద్ద జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఒడిశా వైపు నుంచి వచ్చే వాహనా లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో సిబ్బంది మోహనరావు, నాయుడు పాల్గొన్నారు.

వీధులు ఇలా ఉంటే..
వ్యాధులు ముంచెత్తవా?

టెక్కలి రూరల్/టెక్కలి/ఇచ్ఛాపురం/కంచిలి: ఏ వీధి చూసినా ఏముంది గర్వకారణం అన్న రీతిలో ఎక్కడ చూసినా చెత్తాచెదారాలే దర్శన మిస్తున్నాయి. ఓవైపు రోగాలు వ్యాప్తి చెందు తున్నా పారిశుద్ధ్య నిర్వహణ మాత్రం రోజురో జుకూ అధ్వానంగా మారుతోంది. దీంతో ప్రజ లకు ఇబ్బందులు తప్పడం లేదు. కొన్నిచోట్ల వీధుల్లో చెత్తాచెదారం తొలగిస్తున్నా మళ్లీ రోడ్డు పక్కనే కుప్పలుగా పారబోస్తుండటం, వాటిపై ఆవులు, కుక్కలు, పందులు చేరి చెల్లాచెదురుగా చేస్తుండటంతో పరిస్థితి మొదటికొస్తోంది. రోడ్డు వెంబడి దుర్వాసన వెదజల్లుతుండటంతో వాహ నచోదకులు అవస్థలు పడుతున్నారు. టెక్కలి మేజర్ పంచాయతీ నవీన్‌నగర్, ఎన్టీఆర్ కాలనీ, కంచిలిలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రహదారి, ఇచ్ఛాపురం మున్సిపాలిటీలోని బెల్లు పడ, స్వేచ్ఛావతినగర్, కంద్రవీధి తదితర ప్రాం తాల్లో నిత్యం ఇదే పరిస్థితి నెలకొంటోంది. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు స్పందించి మురు గునీరు, చెత్తాచెదారాలు లేకుండా చర్యలు తీసుకో వాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.


టెక్కలి రూరల్: నవీన్‌నగర్ సమీపంలో స్కూల్ ప్రహరీని ఆనుకుని ఉన్న చెత్తకుప్పలు


టెక్కలి: ఎన్టీఆర్ కాలనీలో ఇళ్ల ముంగిట పారిశుద్ధ్యం దుస్థితి


కంచిలి: ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారిలో చెరువును తలపిస్తున్న మురుగునీరు


ఇచ్ఛాపురం: బెల్లుపడ కాలనీలో చెత్త డంపింగ్ చేసే ప్రదేశం వద్ద పందుల సంచారం


ఇచ్ఛాపురం: కంద్రవీధిలో కాలువలు లేక రోడ్లపై పారుతున్న వాడుకనీరు

ముగిసిన సర్పంచుల శిక్షణ

పలాస: మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న పంచాయతీ సర్పంచులు, కార్యదర్శుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగి సింది. ట్రైనర్లుగా పంచాయతీ కార్యదర్శులు పి.సద్గు ణరావు, కె.చిరంజీవులు వ్యవహరించారు. ఈ సం దర్భంగా ఎంపీడీఓ మెట్ట వైకుంఠరావు మాట్లా డుతూ గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, కరెంటు బిల్లులు తదితర విషయాల్లో తగు జాగ్రత్తలు తీసు కోవాలని చెప్పారు.


మాట్లాడుతున్న ఎంపీడీఓ మెట్ట వైకుంఠరావు

కంచిలి:మండల పరిషత్ సమావేశ మందిరంలో మూడు రోజులుగా సర్పంచ్‌లు, పంచాయతీ కార్య దర్శులకు నిర్వహించిన శిక్షణా తరగతులు శనివా రంతో ముగిశాయి. ఎంపీడీఓ వి.నీరజ ఆధ్వర్యంలో చివరి రోజున తరగతులు నిర్వహించారు. కార్యక్ర మంలో ఈఓపీఆర్‌డీ ఎ.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కంచిలి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మృతులు, గాయాలపాలైన బాధితుని కుటుంబా లను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, నాయకులు శని వారం పరామర్శించారు. దాలేశ్వరం గ్రామానికి చెందిన ప్రాచీన ఒడియా నాటకాల గురువు రాజేం ద్రప్రధాన్(83) అనారోగ్యంతో ఇటీవల మృతిచెం దారు. తలతంపర గ్రామానికి చెందిన దుర్యోధన దొళాయి(39) అనారోగ్యంతో, ఎక్కల గ్రామ పం చాయతీ అర్జునాపురం గ్రామానికి చెందిన బాకి పూర్ణచంద్రుడు, చిన్నశ్రీరాంపురం గ్రామానికి చెం దిన మెజ్జి లక్ష్మీనారాయణకు ఇటీవల రోడ్డు ప్రమా దంలో గాయపడ్డారు. వీరందరినీ పరామర్శిం చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మృత్యుంజయరావు, మండల జేసీఎస్ కన్వీనర్ సురేష్, టి.తిరుపతి, సుమన్, బి.విశ్వనాథం పాల్గొన్నారు.


రాజేంద్రప్రధాన్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం


టెక్కలిలో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న సంఘ నాయకులు

టెక్కలి: ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరా టాలు చేస్తున్న యూనియన్ యూటీఎఫ్ అని సం ఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం టెక్కలిలో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పతాక ఆవిష్కరణలు చేశారు. 50 వసంతాలు సందర్భంగా కాకినాడలో జరగనున్న స్వర్ణోత్సవ కార్యక్రమాలకు సంఘ నాయకులంతా హాజరు కావాలని కోరారు. ప్రభుత్వం వెంటనే జీఓ 117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో యూటీఎఫ్ సంఘ నాయకులు పి.గణపతిరావు, టి.వైకుంఠరావు, పి.ధర్మారావు, కుమారస్వామి, ఆర్.విజయ్‌కుమార్, డి.పాపారావు, కె.నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అక డమిక్ సెల్ కన్వీనర్ ఎల్.వి.చలం, పూర్వ జిల్లా కార్యదర్శి కంచరాన రమేష్, గౌరవాధ్యక్షుడు జి మధుసూదన్‌రావు, శేఖర్ వర్మ, పలాస మండల అధ్యక్ష కార్యదర్శులు ఈ.సిద్దేశ్వరరావు, ఎస్.వి.ర మణ, నాయకులు తమ్మినేని జయరాం, ఎన్.వి.ప ట్నాయక్, కె.రవీంద్ర, దువ్వాడ జనార్దన, టి. మోహన్, బి.వరప్రసాద్, గోపి, సంజయ్‌కుమార్, శ్రీనివాస్ బాబు, పాణిగ్రాహి, జగదీష్ జయప్రద, ఉమాచంద్ర, పాపారావు, రవికుమార్, రామారావు పాల్గొన్నారు.

కంచిలి: స్థానిక సీఐటీయూ కార్యాలయంలో యూటీ ఎఫ్ జెండాను నువాగడ ఐటీడీఏ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గాప్రసాద్ పాఢి ఆవిష్క రించారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ సభ్యుడు సుదర్శన్ బెహరా, మండల ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, అధ్యక్షుడు మురళి నాయక్, మండల కోశాధికారి టి.త్రినాథ్, సహాధ్యక్షుడు జాకబ్ లిమ్మో పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని చినరాజాం లో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిం చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు బల్లా చిట్టిబాబు, మైనపల్లి శ్రీనివాసరావు, ధనుంజయ రావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శరత్ కుమార్, జయరాం, సుందర్‌రావు, ధర్మారావు, సిం హాచలం, మీనాక్షి, ఉమాచందర్, లోకనాథం, శ్రీని వాసరావు పాల్గొన్నారు.

నందిగాం: మండల కేంద్రం నందిగాంలో యూటీ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు వజ్జ సింహాచలం, ప్రతినిధులు బాలామణి, జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు తదితరులు పాల్గొ న్నారు.


వజ్రపుకొత్తూరు రూరల్: పతాకావిష్కరణ చేస్తున్న సంఘ నాయకులు


కంచిలి: జెండాకు సెల్యూట్ చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

12న రక్తదాన శిబిరం

కాశీబుగ్గ : సంతబొమ్మాళి మండలం భావనపా డులో ఈ నెల 12న ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వ ర్యంలో యువత సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి పిచ్చుకల పాపారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముం దుకొచ్చి తలసేమియా చిన్నారులకు అండగా నిలవాలని కోరారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు


గండుపల్లి దేవదాస్

సోంపేట: మండలంలోని గొల్లగండి పంచాయతీ చేపల గొల్లగండి గ్రామా నికి చెందిన గండుపల్లి దేవదాస్ ఐదు రోజులుగా కనిపించడం లేదని కుటుంబ సభ్యులు శనివారం బారువ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గోవా వెళ్తున్నానని చెప్పి పలాస రైల్వే స్టేషన్‌కు వెళ్లిన దేవదాస్ ఆ తర్వాత ఆచూకీ లేద ని, వివరాలు తెలిస్తే 99599 51508 నంబ రుకు తెలియజేయాలని కోరారు.

ఆశ్రమానికి వితరణ


దాతలు అందించిన సామగ్రితో విద్యార్థులు

కంచిలి: మండపల్లి గ్రామంలో సీతయ్య ఫౌం డేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వానప్రస్థాశ్ర మంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల వసతి గృహానికి ఇన్వర్టర్, బ్యాటరీలను సోం పేట పట్టణానికి చెందిన కమల్ ట్రేడర్స్ యజమాని మల్లా తిరుమలరావు త్రివేణి దం పతులు శనివారం బహూకరించారు. ఇచ్ఛా పురం మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ఉపా ధ్యాయులు భోజన సౌకర్యం కల్పించారు. నిర్వాహకుడు గుళ్ల రమేష్, మోహనరావులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

పలాసపురంలో పారిశుద్ధ్య పనులు

సోంపేట: ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని పలాసపురం సర్పంచ్ తడక జోగారావు అన్నారు. శనివారం గ్రామం లో కొలనులో పూడిక తీత పనులు చేయించా రు. పరిసరాలను శుభ్రం చేయించారు. కార్య క్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో వైద్య శిబిరం

ఇచ్ఛాపురం: నియోజకవర్గ ఎమ్మెల్యే బెందాళం అశోక్ పుట్టిన రోజు సందర్భంగా ఇచ్ఛాపురం బస్టాండ్ కూడలిలో టీడీపీ, జనసేన నాయ కులు వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి దాసరి రాజు, టీడీపీ నేతలు కాళ్ల దిలీప్, తవి టయ్య, కాళ్ల అర్జున, జయదేవ్, నాగరాజు, గోపి, సహదేవ్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈగా జి.వి.రమణ


జి.వి.రమణ

వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరు విద్యుత్ శాఖ నూతన ఏఈగా జి.వి.రమణ బాధ్యతలు స్వీక రించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఏఈగా విధులు నిర్వర్తించిన యోగి స్థానంలో ఈయన విధుల్లో చేరారు. రమణ శ్రీకాకుళంలో అసిస్టెంట్ ఇంజినీ ర్‌గా పని చేసి వజ్రపుకొత్తూరు మండలానికి బది లీపై వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బంది కలిసి అభినందించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కాశీబుగ్గ: మందస మండలం సువర్ణాపురం, చిన్నబాహడపల్లి, చిక్కిడిగాం, భావనాపురం గ్రామాల్లో దాసరి శ్రీరాములు, మాధవరావు, డొంకురు కిషోర్, సవర ధర్మారావులు ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబాలను పలాస మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామ సుందర శివాజీ శనివారం పరామర్శిం చారు. ఆయా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్ర మంలో నాయకులు భావన దుర్యోధన, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి


కంచిలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో వైఎస్సార్ సీపీ నేతల నిరసన

కంచిలి/ఇచ్ఛాపురం: విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనంలో శిలాఫలకాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ కంచిలి మండల వైఎస్సార్ సీపీ నేతలు శనివారం సాయంత్రం నిరసన వ్యక్తం చేశారు. కం చిలి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు చేతపట్టి నినాదాలు చేశారు. శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగు లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొ న్నారు. ఇచ్ఛాపురంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీలు బోర పుష్ప, నిమ్మన దాస్, ఎంపీటీసీలు ఉప్పాడ నారాయణ మ్మ, తడక జోగారావు, వైఎస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, వైఎస్ ఎంపీపీ వివేకానంద్, నర్తు ప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి, సాడి శ్యా మ్‌ప్రసాద్‌రెడ్డి, ఇప్పిలి కృష్ణారావు, కారింగి మోహ న్‌రావు, పిలక సంతు, సల్లా దేవరాజు, ప్రత్తి అన్వేష్, నీలాపు డిల్లి, సగ్గు ప్రేమ్, బచ్చు జగన్, పిలక విజయ్, రాంజీ, చిట్టిబాబు, బడకల మోహ న్‌దాస్ వైఎస్సార్‌సీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

మెనూ పక్కాగా అమలు చేయాలి

కాశీబుగ్గ: విద్యార్థులకు మెనూ పక్కాగా అమలు చేసి నాణ్యమైన భోజనం పెట్టాలని దళిత ఐక్యవేదిక ప్రతినిధులు కోరారు. శనివారం మందస గురు కులాన్ని సందర్శించి ప్రిన్సిపాల్ లక్ష్మితో మాట్లా డారు. పిల్లలని చూసేందుకు తల్లిదండ్రులు వచ్చి నప్పుడు వారితో మర్యాదపూర్వకంగా మెలగాల న్నారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక ప్రతి నిధులు సీహెచ్ సత్యం, నగిరి కరుణాకర్, నగిరి నర సింహమూర్తి, నగిరి విజయబాబు, నగిరి మురళి, కొత్తపల్లి ప్రేమ్‌చంద్, నగిరి గౌతమ్ పాల్గొన్నారు.


గురుకులం ప్రిన్సిపాల్ లక్ష్మితో మాట్లాడుతున్న దళిత ఐక్యవేదిక సభ్యులు

దేవదాయ భూముల పరిశీలన


భూమిని పరిశీలిస్తున్న ఈఓ వాసుదేవరావు

కాశీబుగ్గ: మందస మేజరు పంచాయతీ కేంద్రంలో దేవదాయ ధర్మదాయ శాఖకు చెందిన 112/1, 112/2, 112/3, సర్వే నంబర్లలో 4ఎకరాలు 67 సెంట్ల భూమిని దేవదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.వాసుదేవరావు శనివారం పరిశీలిం చారు. రట్టి గ్రామంలోని వల్లభ నారాయణ స్వామి ఆలయానికి చెందిన ఈ భూముల విలువ మార్కెట్ రేటు ప్రకారం సుమారు రూ.15 కోట్లు ఉంటుందని అంచనా. ఈ భూములు ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, వాటిని అడ్డుకోవాలని తహసీ ల్దారుకు రాతపూర్వకంగా తెలియజేస్తామన్నారు. పరిశీలనలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తప్పిన పెను ముప్పు

ఇచ్ఛాపురం రూరల్:

ఈదుపురం నుంచి ఇచ్ఛాపురం వెళ్లే రహదారి మధ్యలో కొన్నాళ్లుగా పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం మట్టిని అన్‌లోడ్ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా అదుపు తప్పడగంతో లారీ ముందు భాగం అమాం తంగా పైకి లేచిపోయింది. పైన విద్యుత్ తీగలు ఉం డటంతో స్థానికులతో పాటు లారీ డ్రైవర్ వణికిపో యారు. అదృష్టవశాత్తు తీగలు తగలకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే స్పందిం చిన సిబ్బంది కొద్దిసేపటి తర్వాత లారీని యథాతథ స్థానంలోకి తీసుకొచ్చారు.


విద్యుత్ తీగల సమీపంలో నిలిచిన లారీ ముందు భాగం

దంత సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

కాశీబుగ్గ : దంత సమస్యలపై నిర్లక్ష్యం వహించకుం డా ప్రారంభ దశలోనే చికిత్స అందించాలని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలా స-కాశీబుగ్గ మున్సిపాలిటీలో మిస్టర్ డెంటిస్ట్ ఆస్పత్రి 12వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డాక్టర్ మెట్ట లక్ష్మీనారాయణ, డాక్టర్ మామిడి శ్రీదేవి నిరంతరం ప్రజలకు అందుబా టులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందిస్తు న్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యాంసుందర శివాజీ, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, నాయకులు వజ్జ బాబూరావు, డాక్టర్లు కూన పవన్, కూన మోహనబాబు, చింతాడ సు. దీర్, సత్యసుభాష్, జయలక్ష్మి, పొందల జగదీష్, బెందాళం కాళింద, సాతుపల్లి హేమసుందర్, నాయకులు బోర కృష్ణారావు, సంతోష్, గోపి పాల్గొన్నారు.


డాక్టర్ లక్ష్మీనారాయణకు కేక్ తినిపిస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు